నమస్తే తెలంగాణ
జోగులాంబ గద్వాల వనపర్తి
5 | మహబూబ్‌నగర్, మంగళవారం 23 ఏప్రిల్ 2024 | JOGULAMBA GADWAL WANAPARTHY

బీజేపీకి ఓటేస్తే కష్టాలు కొనితెచ్చుకున్నట్లే..

ఖమ్మంవాసిని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం నుంచి రెండుసార్లు ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంతానికి ఆయన ఒక్క మంచి పని కూడా చేయలేదు. ఖమ్మం వాసులకు నాగర్‌కర్నూల్ ప్రజలపై ప్రేమ ఎందుకుంటుంది. ఎన్నికలు ముగియగానే పదవులు పొంది కనిపించకుండా పోతారు. నియోజకవర్గానికి నిధులను తీసుకురావడంలో ఎంపీలు అలసత్వం వహించడం వల్లే నష్టం జరిగింది. రాజకీయ పబ్బం గడుపుకొనేందుకే ఈ పార్లమెంట్ స్థానాన్ని నాయకులు వాడుకున్నారు. బీజేపీకి ఓటేస్తే మన బొంద మనం తవ్వుకున్నట్లే. 26 ఏండ్ల అనుభవంతో చెబుతున్నా.. బీజేపీ అత్యంత ప్రమాదకరమైనది. వారికి మళ్లీ అధికారమిస్తే రాజ్యాంగాన్నే మారుస్తారు. పాలించే ఇగురం లేక కాంగ్రెసోళ్లు రాష్ట్రాన్ని ఆగం చేస్తున్నారు. ఓటర్లు అప్రమత్తంగా ఉండి బీఆర్ఎస్‌ను గెలిపించాలి.

- ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి

నిజాయితీపరులకు అండగా నిలవాలి

- ప్రతిభావంతుడైన ప్రవీణ్‌కుమార్‌ను పార్లమెంట్‌కు పంపుదాం
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

రేవల్లిలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న నిరంజన్‌రెడ్డి, ఆర్ఎస్పీ

గోపాల్‌పేట/పెద్దమందడి, ఏప్రిల్ 22 : నాగర్‌కర్నూల్ ఎంపీ స్థానానికి బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అత్యంత ప్రతిభావంతుడని, ఆయనను భారీ మెజార్టీతో గెలిపించుకొని పార్లమెంట్‌కు పంపుదామని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటి వరకు నాగర్‌కర్నూల్ చరిత్రలో ఇంతటి విజ్ఞానవంతుడు ఎన్నికల్లో పోటీ చేయలేదని మంత్రి వెల్లడించారు. సోమవారం రేవల్లి, గోపాల్‌పేట, పెద్దమందడి మండలాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్పీతో కలిసి మాజీ మంత్రి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి మాట్లాడుతూ.. పోలీసు ఉద్యోగాన్ని వదులుకుని పేదల జీవితాల్లో వెలుగు నింపాలనే ఉద్దేశంతో ఎంపీగా పోటీ చేస్తున్నారన్నారు. నిజాయితీపరులు, నికార్సైన వ్యక్తులకు ఓటర్లు అండగా నిలవాలని కోరారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్‌కు ఇంత నిబద్ధత కలిగిన వ్యక్తి పోటీ చేయడాన్ని తన రాజకీయ జీవితంలోనే చూడలేదన్నారు. తనను అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించి ఫలితాన్ని స్వయంగా చూస్తున్నారన్నారు. ఈ ఎన్నికలు పదేండ్ల అభివృద్ధి, నాలుగు నెలల నయవంచనకు మధ్య జరుగుతున్నవని, ప్రవీణ్‌కుమార్‌కు ఓటేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ప్రభుత్వం ఉంటుందో? ఊడుతుందోనని ఆ పార్టీ నాయకులే అంటున్నారన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన నెలకే 2లక్షల ఉద్యోగాలిస్తామని చెప్పి ఒక్కరికైనా ఇచ్చిందా అని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధిని గుర్తించి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. పార్లమెంట్‌లో తెలంగాణ వాణిని, విద్యార్థుల సమస్యలపై ఆర్ఎస్పీ ప్రస్తావిస్తాడన్నారు. అనంతరం పెద్దమందడికి చెందిన 30మంది బీఎస్పీ నాయకులు నిరంజన్‌రెడ్డి, ఆర్ఎస్పీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బైకాని శ్రీనివాస్ యాదవ్, అభిలాష్‌రావు, గోపాల్‌పేట ఎంపీపీ సేనాపతి, జెడ్పీటీసీ భీమయ్య, వైస్ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి, విజయమోహన్, పెద్దమందడి జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు వేణుయాదవ్, నాయకులు దయాకర్, రాజాప్రకాశ్‌రెడ్డి, కుమార్‌యాదవ్, తిరుపతయ్య యాదవ్, చంద్రశేఖర్, మతీన్, శివరాంరెడ్డి, దొడ్ల రాములు, కాలకురుమయ్య, లక్ష్మణ్, పరమేశ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కళాకారుల ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

నడిగడ్డలో కళాకారుల ప్రచార రథం

- జెండా ఊపి వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండ్ల

గద్వాల, ఏప్రిల్ 22 : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన కళాకారుల ప్రచార వాహనాన్ని జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఎంపీ ఎన్నికల్లో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా, పదేండ్లలో రాష్ట్రానికి కేసీఆర్ చేసిన అభివృద్ధిని వివరించడానికి ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజశేఖర్, వైస్ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, విజయ్, మోబిన్, వంట భాస్కర్, సతీశ్, కళాకారులు చరణ్ బృందం తదితరులు పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటేయాలని చిరువ్యాపారస్తులను కోరుతున్న గువ్వల బాలరాజు

మరోసారి మోసపోవద్దు

- హామీల అమలులో పూర్తిగా కాంగ్రెస్ విఫలం
- ఆర్ఎస్పీని భారీ మెజార్టీతో గెలిపించాలి
- బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు

అచ్చంపేట, ఏప్రిల్ 22 : మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు మరోసారి మోసపోకుండా ఆ పార్టీకి బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు సూచించారు. సోమవారం మార్నింగ్‌వాక్‌లో భాగంగా ఆయన పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో వాకర్స్‌తో మాట్లాడారు. అక్కడి నుంచి పాతబజార్, లింగాల రోడ్డులోని టీస్టాల్ వద్ద టీ తాగి చిరు వ్యాపారులతోపాటు కలిసిన వారందరినీ పలుకరిస్తూ ప్రచారం నిర్వహించారు. అనంతరం రెండో వార్డులోని సాయినగర్ కాలనీలో పర్యటిస్తూ సర్కారు వైఫల్యాలు ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నంతకాలం రాష్ట్రం సుభిక్షంగా ఉన్నదని, కాంగ్రెస్ వస్తూనే కరువును తీసుకొచ్చిందన్నారు. పంటలు ఎండిపోయిన రైతులకు ఎకరానికి రూ.25వేల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో ఇసుక అక్రమ రవాణా, అక్రమ మైనింగ్ మాఫియా రాజ్యమేలుతున్నదన్నారు. కొత్తగా ఇల్లు కట్టుకునేవారికి ఇసుక కొనుగోలు భారంగా మారిందన్నారు. బీఆర్ఎస్‌ను ఓడించి తప్పుచేశామని ప్రజలు, రైతులు ఇప్పుడు బాధపడుతున్నారన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించి జాతీయ పార్టీలకు బుద్ధి చెప్పాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ వల్ల ఏదీ కాదని.. పేదల కోసం ప్రశ్నించే గొంతుకైన బీఆర్ఎస్‌ను నియోజకవర్గ ప్రజలు అత్యధిక మెజార్టీ అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ నర్సింహాగౌడ్, మైనార్టీ నాయకులు అమినుద్దీన్, పార్టీ పట్టణ అధ్యక్షుడు పులిజాల రమేశ్, కౌన్సిలర్లు నిర్మలాబాలరాజు, రమేశ్‌రావు, అంతటి శివ, నాయకులు శంకర్, వంశీ, రాకేశ్, లింగం, రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

నేడు అలంపూర్‌కు కేటీఆర్ రాక

- చౌరస్తాలో బీఆర్ఎస్ సన్నాహక సమావేశం

అలంపూర్, ఏప్రిల్ 22 : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా అలంపూర్ చౌరస్తాలోని ఏజీఆర్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నాగర్‌కర్నూల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై దిశా నిర్దేశం చేయనున్నారు. ఉదయం 9గంటలకు నిర్వహించే సమావేశానికి నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు హాజరుకానున్నారు. సమావేశానికి అలంపూర్ నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలిరావాలని శ్రేణులు పిలుపునిచ్చారు.

బీజేపీ, కాంగ్రెస్ దొందూ దొందే..

జడ్చర్లలో జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, వేదికపై మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి

- మోసపూరిత పార్టీలకు ఓటుతోనే బుద్ధి చెప్పాలి
- కాంగ్రెస్ పాలనలో ఆగమైతున్న రైతన్నలు
- గడపగడపకూ వెళ్లి ఆరు గ్యారెంటీలపై ఆరా తీయండి
- ప్రభుత్వంపై రైతన్నలు కసిగా ఉన్నారు
- అబద్ధపు హామీలతో మోసపోయిన ప్రజలు
- మనసున్న మారాజు.. కేసీఆర్
- కష్టపడి పనిచేసి బీఆర్ఎస్ సత్తా చాటుదాం
- సన్నాహక సమావేశాల్లో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

జడ్చర్ల టౌన్/ఆత్మకూరు/ధన్వాడ/మదనాపురం, ఏప్రిల్ 22 : ప్రజలను మోసం చేయడంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు దొందూ దొందేనని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తే.. బీజేపీ పార్టీ దోఖా చేసిందన్నారు. ప్రజలను మోసం చేయడంలో ఈ రెండు పార్టీలు ఒకదానికి మించి మరొకటి ఉంటాయన్నారు. అబద్ధపు హామీలను నమ్మి కాంగ్రెస్‌ను గెలిపించిన ప్రజలు మోసపోయారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం బీఆర్ఎస్ పాలమూరు జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జడ్చర్లలోని చంద్రాగార్డెన్‌లో, పేట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ధన్వాడ కన్వెన్షన్ హాల్‌లో, మదనాపురం మండలం దంతనూరు శివారు ఏవన్ ఫంక్షన్ హాల్‌లో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో, ఆత్మకూరులోని సాయి తిరుమల కల్యాణ మండపంలో బీఆర్ఎస్ శ్రేణుల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశాలకు ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, పాలమూరు, పేట, జిల్లాల బీఆర్ఎస్ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, రాజేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, శాట్ మాజీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి, మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికల పరిశీలకుడు పల్లె రవికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ అధికారం కోసం నోటికొచ్చిన హామీలిచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు వాటిని అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఇబ్బందులు పడుతున్నా సర్కారు పట్టించుకోవడంలేదని, ఆ పార్టీని ఓడించేందుకు రైతులు కసిగా ఉన్నారన్నారు. అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన కేసీఆర్ మనసున్న మారాజని కొనియాడారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఉంటే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తయ్యేదని, అనేక కంపెనీలొచ్చి జిల్లావాసులకు ఉపాధి లభించేదన్నారు. బీజేపీ రాముని పేరుతో రాజకీయం చేస్తున్నదని దుయ్యబట్టారు. బీఆర్ఎస్‌లోనూ రాముడు (కేటీఆర్), లక్ష్మణుడు (జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి) ఉన్నారన్నారు. కాంగ్రెసోళ్లు ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై గడపగడపకూ వెళ్లి ఆరా తీయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సర్కారు హామీలు అందని వారంతా బీఆర్ఎస్‌కు ఓటు వేసేలా చూడాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన పొరపాట్లను సరిదిద్దుకునే అవకాశం వచ్చిందని, మరొసారి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జెడ్పీవైస్ చైర్మన్ యాదయ్య, గిరిజన కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాల్యానాయక్, నారాయణపేట జెడ్పీ కోఆప్షన్ సభ్యులు వాహిద్, జడ్చర్ల, ఆత్మకూరు, అమరచింత మున్సిపల్ చైర్‌పర్సన్లు లక్ష్మి, గాయత్రీయాదవ్, మంగమ్మగౌడ్, ఆత్మకూరు ఎంపీపీ శ్రీనివాసులు, జెడ్పీటీసీ శివరంజని, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రఘుపతిరెడ్డి, రవికుమార్‌యాదవ్, ఎం.వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, మున్సిపల్ వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, జడ్చర్ల సింగిల్‌విండో అధ్యక్షుడు సుదర్శన్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు గోపర్ధన్‌రెడ్డి, లక్ష్మయ్య, మురళి, కౌన్సిలర్లు, మాజీ ఎంపీపీ శ్రీధర్‌గౌడ్, అమరచింత మార్కెట్‌యార్డ్ చైర్మన్ ఎస్.ఎ.రాజు, మాజీ చైర్మన్ నాగభూషణంగౌడ్, అమరచింత పార్టీ ప్రెసిడెంట్ రమేశ్, నాయకులు రాజవర్ధన్ రెడ్డి, సంపత్‌కుమార్, సలీం, చంద్రశేఖర్, శ్రీనివాస్‌గౌడ్, సునీల్‌రెడ్డి, సచిన్, మల్లేశ్, శశికళ, ఇర్ఫాన్, శ్రీనివాసరెడ్డి, రవి, బాలరాజు, మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

కాంగ్రెస్ హామీలు ఉత్తి ముచ్చటే..

'కాంగ్రెస్ మోసపూరిత పార్టీ. ప్రజలను నమ్మించి మోసం చేసింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో రూ.4 వేల పింఛన్, మహిళలకు నెలకు రూ.2,500, ఇలా ఆరు గ్యారెంటీలంటూ ప్రజలను మోసం చేసింది. కేవలం బస్సు మాత్రమే మహిళలకు ఫ్రీగా నడిపిస్తున్నారు. ఇదొక్కటి ఇస్తే సరిపోతదా.. ఫ్రీ కరెంట్ ఇవ్వడం లేదు. చెప్పిన పనులు చేయడం లేదు.. ఇలాంటి కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో మల్లెట్లా ఓట్లేయాలి. ఆ పార్టీ నిజస్వరూపం బయటపడింది. ప్రజలను మోసం చేస్తే ప్రజలే గుణపాఠం చెబుతారు'. అని నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో జరిగిన బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో సదరు మహిళ మాట్లాడుతూ కాంగ్రెస్ పనితీరును ఎండగట్టింది.

- వడ్డె మంగమ్మ, కాంగ్రెస్ మహిళా కార్యకర్త, దినసరి కూలి, ధన్వాడ

అలాంటి నాయకులను తరిమికొట్టాలి.. : చిట్టెం

ఎన్నికలప్పుడు మాత్రమే గ్రామాల్లోకి వచ్చే కాంగ్రెస్, బీజేపీ నాయకులను ఓడించాలని కార్యకర్తలకు మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. కేసీఆర్ హయాంలో సంక్షేమం అందని ఇల్లు లేదన్నారు. కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి కేసీఆర్ అందించిన పథకాలను వివరించాలని సూచించారు. ఎన్నికలప్పుడు డీకే అరుణ, వంశీచంద్‌రెడ్డిలు ఓట్లు అడగడానికి వస్తే ఈ ప్రాంతానికి ఏం చేశారో అడగాలన్నారు. రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి వారే గుణపాఠం చెబుతారన్నారు. మతం పేరుతో ఓట్లు అడిగే బీజేపీని బొందపెట్టాలన్నారు. అరుణ మంత్రిగా ఉండి ధన్వాడకు చేసిందేమీలేదన్నారు. పంటలు ఎండిపోయి రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించాలి.. : ఆల

ప్రపంచమే గర్వించేలా కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మిస్తే కాంగ్రెస్ పార్టీ విష ప్రచారం చేస్తున్నదని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దుయ్యబట్టారు. మరమ్మతులు చేయకుండా రైతాంగాన్ని ఇబ్బందులు పెడుతుందని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో విడుదల చేసిన నోటిఫికేషన్లకు ఉత్తర్వులిచ్చి తామే ఉద్యోగాలిచ్చామని చెప్పడం కాంగ్రెస్‌కే చెల్లిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీని చిత్తుగా ఓడించాలని అభ్యర్థించారు. రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని అధికారంలోకొచ్చి ఇప్పుడేమో దాటవేత ధోరణితో రైతులను గోస పెడుతున్నదన్నారు. కేసీఆర్ పాలనలో మండు వేసవిలోనూ చెరువులు జలకళను సంతరించుకోగా కాంగ్రెస్ పాలనలో చుక్కనీరు లేక వెలవెలబోతున్నాయన్నారు.

నాలుగో రోజు పది నామినేషన్లు

- పాలమూరులో నాలుగు, కందనూలులో ఆరు..

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 22 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నాలుగో రోజు (సోమవారం) మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానాలకు పదిమంది తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు అందజేశారు. పాలమూరు పార్లమెంట్‌లో నాలుగు నామినేషన్లు దాఖలు కాగా.. ఇద్దరు ప్రధాన పార్టీ నేతలు, మరో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులున్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా కె.రామలింగప్ప, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి తరపున ప్రతినిధి, విడుతలై చిరుతైగల్ కచ్చి (VCK) పార్టీ అభ్యర్థిగా కె.శంకర్‌రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా ఎస్.సరోజనమ్మలు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రవినాయక్‌కు నామినేషన్ పత్రాలను అందజేశారు. నాగర్‌కర్నూల్ లోక్‌సభ నియోజకవర్గ స్థానానికి ఆరుగురు నామినేషన్లు దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి ఉదయ్‌కుమార్ తెలిపారు. పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా ప్రసంగి, అలయన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రీఫామ్స్ పార్టీ (ఆదార్ పార్టీ) అభ్యర్థిగా అంబోజు రవి, కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి తరపున ఆయన సతీమణి రాజా బన్సీదేవి మల్లు, బీఆర్ఎస్ అభ్యర్థిగా ఆర్ఎస్ (రేపల్లె శివ) ప్రవీణ్‌కుమార్, బీజేపీ అభ్యర్థిగా పోతుగంటి రాములు, పోతుగంటి భరత్ ప్రసాద్ నామినేషన్ వేశారు.

నాగర్‌కర్నూల్ రిటర్నింగ్ అధికారి ఉదయ్‌కుమార్‌కు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న గువ్వల బాలరాజు, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

తెలంగాణపై ఒక్కరూ మాట్లాడలే..

ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లోని ప్రాజెక్టులకు జాతీయహోదా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణలోని కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులకు జాతీయహోదా ఎందుకివ్వలేదు. కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు తెలంగాణ అభివృద్ధిపై పార్లమెంట్‌లో ఒక్కరూ మాట్లాడలేదు. బీఆర్ఎస్ హయాంలో 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించేస్థాయికి తెలంగాణ ఎదిగింది. మోదీ ఇంటింటికీ అక్షింతలు మాత్రమే పంపాడు.. కానీ దేశానికే అన్నం పెట్టిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుంది. తెలంగాణ ధాన్యం కొనబోమని చెప్పిన బీజేపీ ఇప్పుడొచ్చి ఓట్లలా అడుగుతుంది. హిందూ ముస్లింల పేరుతో బీజేపీ మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నది. బీజేపీకి వ్యతిరేకంగా పనిచేస్తున్న వారిపై ఈడీ కేసులతో భయపెడుతున్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయని కాంగ్రెస్‌కు, మతం పేరుతో రాజకీయం చేసే బీజేపీకి ఓట్లడిగే నైతిక హక్కులేదు. ఎంపీ ఎన్నికల తర్వాత సంక్షేమ పథకాలకు కాంగ్రెస్ గుడ్‌బై చెబుతుంది. వారి మోసం ప్రజలకు అర్థమైంది. భవిష్యత్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుంది. జిల్లా అభివృద్ధి కోసం కేంద్రంతో కొట్లాడుతా. మరోసారి ఆశీర్వదించి ఎంపీగా గెలిపించండి.

- మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మహబూబ్‌నగర్ ఎంపీ

రాముడిని మొక్కుదాం.. బీజేపీని తొక్కుదాం : లక్ష్మారెడ్డి

పార్లమెంట్ ఎన్నికల్లో సమిష్టిగా కష్టపడి పనిచేసి బీఆర్ఎస్ సత్తాచాటుదామని బీఆర్ఎస్ పాలమూరు జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి అన్నారు. కాంగ్రెస్ మాయమాటలు, అబద్ధపు హామీలకు మోసపోయి ప్రజలు ఓట్లు వేశారన్నారు. మోసం చేయడమే కాంగ్రెస్ నైజమని విమర్శించారు. ప్రజలు, రైతుల కోసం సంక్షేమ పథకాలను తీసుకొచ్చిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. అబద్ధాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ రైతులను నట్టేట ముంచుతున్నదన్నారు. అబద్ధాలు ఎలా మాట్లాడాలో సీఎం రేవంత్‌రెడ్డిని చూసి నేర్చుకోవాలన్నారు. పంట బోనస్, రుణమాఫీ, పంట నష్టపరిహారం అందించాలని కోరుతూ రైతులతో పోస్టుకార్డులు రాయించి ప్రభుత్వానికి పంపించాలని కార్యకర్తలకు సూచించారు. హస్తం, కమలం మోసాలను ప్రజలు గుర్తిస్తున్నారని, పార్లమెంట్ ఎన్నికల్లో 10 నుంచి 12 స్థానాలు బీఆర్ఎస్ గెలుస్తాయని ఇటీవల చేసిన సర్వేలో తేలిందన్నారు. రాముడిని మొక్కుదాం.. బీజేపీని తొక్కుదాం అనే నినాదంతో సోషల్‌మీడియాలో ప్రచారం మొదలైందన్నారు. ఈనెల 26న మహబూబ్‌నగర్‌కు కేసీఆర్ రానున్న సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

ఒక్క ఎకరాకు సాగునీరిచ్చినా రాజకీయాలు వదిలేస్తా : ఎస్ఆర్‌రెడ్డి

బీజేపీ నేతలు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేయించడం వల్లే ఓడిపోయానని నారాయణపేట బీఆర్ఎస్ అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి అన్నారు. ఈ విషయం తెలిసే పేట నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన రతంగ్‌పాండురెడ్డి పార్టీకి రాజీనామా చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. కార్యకర్తలు సక్రమంగా పని చేయకపోవడం, బీజేపీ ఓట్లు కాంగ్రెస్‌కు పడడంతోనే ఓటమిని చవిచూశామన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలతో రెండులక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని బీఆర్ఎస్ ప్రణాళికలు రచిస్తే నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పేరుతో ధన్వాడకు సాగునీరు రాకుండా చేస్తున్నారన్నారు. కొడంగల్, నారాయణపేట ఎత్తిపోతల నుంచి ధన్వాడ మండలంలో ఒక్క ఎకరాకు సాగునీరిచ్చినా రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. ధన్వాడ చెరువు పూడికతీతతో ఒండ్రుమట్టిని ఇక్కడి ఆడబిడ్డ మక్తల్ కాంట్రాక్టర్లకు అమ్ముకోవడం తప్పా.. అభివృద్ధి శూన్యమన్నారు. తెలంగాణ అస్థిత్వాని సంరక్షించిన ఏకైక పార్టీ బీఆర్ఎస్సేనన్నారు. ప్రజలకు బీజేపీ చేసిందేమీ లేదని, పేదల నడ్డి విరుస్తూ కార్పొరేట్ కంపెనీలకు వత్తాసు పలికిందని ధ్వజమెత్తారు. పదేండ్ల బీజేపీ పాలనలో తెలంగాణకు ఒక్క వైద్య కళాశాల కూడా మంజూరు చేయలేదని, కేసీఆర్ జిల్లాకో కళాశాల ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.

వస్తున్నాం.. లింగమయ్యా..

- సలేశ్వరం జాతర ప్రారంభం

లింగాల, ఏప్రిల్ 22 : నల్లమల ప్రాంతంలోని సలేశ్వరం క్షేత్రానికి సోమవారం నుంచి భక్తులు భారీగా తరలివెళ్తున్నారు. ఐదు రోజుల పాటు నిర్వహించే ఉత్సవాలను అటవీ శాఖ మూడు రోజులకు అనుమతించడం, రాత్రి వేళ ప్రయాణాన్ని నిషేధించడంతో భక్తులు ఇబ్బందులు పడుతూనే క్షేత్రాన్ని చేరుకుంటున్నారు. వారి సౌకర్యార్థం ఆర్టీసీ డిపోల నుంచి ప్రత్యేక బస్సులను నడిపిస్తున్నారు. 'వస్తున్నాం లింగమయ్య' నినాదంతో నల్లమల కొండలు మార్మోగుతున్నాయి. సలేశ్వరానికి రెండు మార్గాల ద్వారా భక్తులు తరలి తున్నారు. శ్రీశైలం వెళ్లే రోడ్డు మార్గంలోని ఫరహాబాద్ మీదుగా రాంపూర్, అప్పాపూర్ చెంచు పెంటల వరకు వాహనాల్లో వెళ్లి అక్కడి నుంచి కాలినడకన లింగమయ్యను చేరుకుంటున్నారు. మరో రూట్‌లో లింగాల మీదుగా అప్పాయిపల్లి మార్గం గుండా గిరిజగుండాల వరకు వాహనాలలో వచ్చి అక్కడి నుంచి 7కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించి క్షేత్రాన్ని చేరుకుంటున్నారు. కాగా గతంలో లేని విధంగా రెండేండ్లుగా అటవీ శా